క్లుప్తంగా

కాసాని విజయం ఖాయం

హుడాకాంప్లెక్స్: చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ఘన విజయం సాధిస్తారని సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్‌కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను సరూర్‌నగర్ డివిజన్‌లో ఉదయం నుంచి పరిశీలించారు. ఎన్నికల పోలింగ్ అయిపోయిన తర్వాత ఆయన మాట్లాడుతూ.. గతంతో పోల్చుకుంటే ఓటింగ్ శాతం పెరగవచ్చన్నారు. ఓటర్లు స్పష్టమైన మెజార్టీ ఇవ్వబోతున్నారని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాల అభివృద్ధి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట: దేశంలో సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలించేందుకు సోమవారం ఆయన మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట, బైర్కాన్‌పల్లి, మంగళిగూడ, కొత్తపేట, కేశంపేట, బోదునంపల్లి, లేమామిడి, నిర్దవెళ్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నిర్దవెళ్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. పోలింగ్ సరళిని పరిశీలిస్తే రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు అర్థమవుతోందన్నారు. ఆర్థిక నేరగాళ్లను బీజేపీ పోషిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్య ముసుగులో నిధులను కొల్లగొట్టి 28 మంది విదేశాలకు పారిపోయారన్నారు. దేశంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ పార్టీ ఆదరిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సురేశ్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, ఇబ్రహీం, మక్బూల్, అమేర్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

కడ్తాల్: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన సుదర్శన్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం 1998–99 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లో ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, అనిల్, నరేందర్, రఘునాథ్, సుజాత, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్కెపల్లిలో మొరాయించిన ఈవీఎం

భైఠాయించిన ఓటర్లు

మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లి గ్రామంలో 142 పోలింగ్ బూత్‌లో ఉదయం నుంచే ఈవీఎం మొరాయిస్తూ నడిచింది. ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఓటు వేయడానికి కుటుంబ సభ్యులతో రాగా 15 నిమిషాల పాటు 142వ బూత్‌లో ఉన్న ఈవీఎం అధికారులను సతాయించింది. ఆ తరువాత అధికారులు ఈవీఎం సరిచేయగా యథావిధిగా కొనసాగింది. ఎంపీ రంజిత్‌రెడ్డి ఓటు వేసిన ఈవీఎం మధ్యాహ్నం 2 నుంచి 3.30 గంటల వరకు దాదాపు గంటన్నర సేపు నిలిచిపోయింది. దీంతో ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లు అధిక సంఖ్యలో గుమిగూడడంతో అక్కడ కొంతసేపు గొడవ మొదలైంది. దీంతో సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్నికల సిబ్బంది పోలింగ్ బూత్‌కు చేరుకొని పోలీసులు ఓటర్లను సముదాయించారు. అధికారులు వేరే ఈవీఎంను ఏర్పాటు చేసి ఓటు వేయించారు. మొరాయించిన ఈవీఎంలో 525 ఓట్లు పోలైనట్లు అక్కడ ఉన్న ఏజెంట్లతో పాటు నాయకులకు తెలిపారు. దీనిని యథావిధిగా సీల్ చేసి పంపుతామని సూచించారు. దీంతో గంటన్నర నిలిచిపోయిన ఓటరు ప్రక్రియ కొనసాగింది.

సత్తాచాటిన విద్యార్థులు

కడ్తాల్: సీబీఎస్ఈ ఇంటర్, ఎస్ఎస్‌సీ ఫలితాల్లో మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ సీనియర్ సెకండరీ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్‌నాంపల్లి సోమవారం తెలిపారు. పదో తరగతిలో కందికంటి హర్షిక 561/600 సాధించి ప్రథమ స్థానంలో నిలవగా, ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో రోహిత్ 423/500 సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి చేయూత

కడ్తాల్: మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసిన సుదర్శన్ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సోమవారం 1998–99 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్గించారు. అనంతరం ఉపాధ్యాయుడి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుడి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో పూర్వ విద్యార్థులు డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్ గుప్తా, అనిల్, నరేందర్, రఘునాథ్, సుజాత, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


కందుకూరులో ఓటు హక్కు వినియోగించుకున్న ఓ దివ్యాంగురాలు


అల్మాస్‌గూడలో ఓటు వేసిన కార్పొరేటర్ బోయపల్లి దీపికారెడ్డి దంపతులు


నాదర్‌గుల్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ ఇంద్రసేనా దంపతులు


కందుకూరు:సాయిరెడ్డిగూడలో ఓటు వేసిన వృద్ధురాలు


మహేశ్వరం: ఓటు వేయడానికి వస్తున్న వికలాంగురాలు


నాదర్‌గుల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ నేత అందెల శ్రీరాములుయాదవ్ దంపతులు


బాలాపూర్‌లో ఓటు వేసిన మేయర్ చిగురింత పారిజాత దంపతులు

ముగిసిన పోలింగ్

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నియోజక వర్గంలోని ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు ఉదయమే క్యూలైన్లో నిల్చున్నారు. తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. ఎండను సైతం లెక్క చేయకుండా తమ అభిమాన నాయకులను గెలిపించుకోవడం కోసం ఓటు హక్కు వినియోగించుకున్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆయా కేంద్రాల్లో ఓటు వేశారు. కొత్తూర్‌లోని 476 బూత్‌లో అర గంట వీవీఎం మొరాయించింది. కొత్తగూడలోని 472 బూత్‌లో మధ్యాహ్నం సమయంలో అర గంట పాటు మొరాయించింది. ఆ తర్వాత యథావిధిగా పోలింగ్ కొనసాగింది. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

– (సాక్షి నెట్‌వర్క్)


బడంగ్‌పేట్‌లో ఓటు వేసిన కార్పొరేటర్ భీమిడి స్వప్న దంపతులు


కందుకూరు: పులిమామిడిలో వీల్‌చైర్‌లో వెళ్లి ఓటు హక్కు వినియోగించుకున్న ఓ వృద్ధుడు


మీర్‌పేట: ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి. కుటుంబ సభ్యులు


మీర్‌పేట: ఓటర్ స్లిప్పులు అందజేస్తున్న బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్


కందుకూరు: ఓటు వేసిన అనంతరం సిరాగుర్తు చూపిస్తున్న ఓటర్లు


మీర్‌పేట: జిల్లెలగూడలో మేయర్ దుర్గకు స్లిప్ప అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


అమీర్‌పేట్: ఓటింగ్ సరళిని తెలుసుకుంటున్న జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి


మీర్‌పేట: ఓటు వేసేందుకు క్యూలో ఓటర్లు


తుక్కుగూడ: రావిర్యాలలో క్యూలో నిల్చున్న మహిళలు

మహేశ్వరంలో 52.70శాతం నమోదు

మహేశ్వరం: మహేశ్వరం నియోజకవర్గంలో పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ ముందుగా మందకొడిగా జరిగిన మధ్యాహ్నం వరకు పుంజుకుంది. నియోజకవర్గంలోని మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్, సరూర్‌నగర్ మండలాల్లో మొత్తం 537 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుంచి 6గంటల వరకు ఓటు వేయడానికి ఓటర్లు క్యూలైన్లో ఉన్నారు. ఓటింగ్ సరళి ఉదయం 7 గంటల నుంచి 9గంటల వరకు 7.26 శాతం, 9 గంటల నుంచి 11 గంటల వరకు 18.65 శాతం, 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 33.13 శాతం, ఒంటి గంట వరకు మధ్యాహ్నం 3 గంటల వరకు 31.84 శాతం, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 41.3 శాతం పో లింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 52.70 శాతం ఓటింగ్ నమోదైంది. పలు పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ ప్రక్రియ కొంత ఆలస్యమైంది. మొత్తం 52.70 శా తం నమోదైంది. నియోజకవర్గంలోని ప్రతి మండలం, మున్సిపల్, వార్డుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలేత్తకుండా మహేశ్వరం జోన్ డీసీపీ సిహెచ్.శ్రీనివాస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశా రు. ప్రతి పోలింగ్ స్టేషన్ల వద్ద 144 సెక్షన్ విధించారు.

పహాడీషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటల నుంచి మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ 10 గంటల అనంతరం ఊపందుకుంది. సున్నితమైన షాహీన్‌నగర్‌లోని వీఐపీ స్కూల్, జల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలోని బూత్‌లను చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పరిశీలించారు. నియోజకవర్గంలో సమస్యాత్మక బూత్‌లు ఉండడంతో రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి పర్యటించి ఎన్నికల సరళిని పర్యవేక్షించారు.

బీఆర్ఎస్ అస్త్ర సన్యాసం..!

తాండూరు: లోక్‌సభ ఎన్నికలకు రెండు రోజుల ముందే బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల పోరులో అస్త్ర సన్యాసం చేసింది. పక్షం రోజుల నుంచి చెవేళ్ల పార్లమెంట్ పరిధిలో ఆ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం గులాబీ శ్రేణులంతా భారీగా ప్రచారం చేశారు. అయితే ముందస్తు సర్వేల ఆధారంగా బీఆర్ఎస్ ఎన్నికల రేసు నుంచి సైలెంట్ అయిందనే ప్రచారం జరుగుతోంది. పోలింగ్ మెనేజ్‌మెంట్ విషయంలో పార్టీ పెద్దల నుంచి సహకారం అందక పోవడం.. శ్రేణులపై ఒత్తిడి పెరిగిందని, దీంతో మాజీ రోహిత్‌రెడ్డి తాండూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం. అనంతరం సోమవారం బషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్ గ్రామంలో పైలట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకే..

జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. అయితే ఓట్లు చీలితే కాంగ్రెస్ పార్టీకి మేలు చేకూరుతుందన్న ఉద్దేశంతో పార్టీ నియోజకవర్గ పెద్దలు.. పోలింగ్‌కు 48 గంటల ముందు సైలెంట్ అయ్యారు. దీంతో గులాబీ శ్రేణులు మెజార్టీ స్థాయిలో కమలం పార్టీకి ఓటు వేశారనే ప్రచారం లేకపోలేదు.

కాంగ్రెస్ గెలుపు ఖాయం

భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: భువనగిరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని పోలింగ్ శాతం తగ్గడంతో తనకెంత మెజార్టీ వస్తుందో ఇప్పుడే చెప్పలేనని కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఇబ్రహీంపట్నంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సోమవారం స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ కేసులో జైల్లో ఉన్న కుతూరు కవితను విడుదల చేయించేందుకు బీఆర్ఎస్‌ను బీజేపీకి కేసీఆర్ తాకట్టు పెట్టినట్లేల్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లు వేయమని బీఆర్ఎస్ శ్రేణులు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. అనంతరం


మీడియాతో మాట్లాడుతున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్, బీజేపీలు అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. వంద రోజుల్లోనే రాష్ట్రంలో బీఆర్ఎస్ పతనమైపోయిందన్నారు. తిరుగులేని మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

వైభవంగా అష్టలక్ష్మిఆలయ బ్రహ్మోత్సవాలు


లక్ష్మినారాయణ స్వామి వారిని కాలనీలో ఊరేగింపు చేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవీ కాలనీలోని అష్టలక్ష్మి ఆలయ 28 వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు చేశారు. అలాగే ఆలయంలో భగవద్రామానుజుల వారి జయంతి (చందనగోష్టి) నిర్వహించారు. యాగశాలలో ఇష్టిశాలలో పూర్ణాహుతి, సాయమారాధన, హోమం, బలిహరణ, అనంతరం భక్తుల కోలాహలం మధ్య పెద్దరథోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాప్రాప్తికి శ్రీ హయగ్రీవేష్టి నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ సురేశ్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, కమిటీ సభ్యులు గంప జగన్, ఐతే అంజయ్య గుప్తా, గౌరిశెట్టి అరుణ్, చిలుక ఉపేందర్‌రెడ్డి, బొగ్గరపు రవీందర్, దాచేపల్లి శ్రీనివాస్, తమ్మన శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

బొంరాస్‌పేట: పాత్రికేయుడు ఉప్పరి వెంకటయ్య పార్థీవ దేహానికి సోమవారం పలువురు కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేత తిరుపతి రెడ్డి మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా పత్రికా రంగంలో విలేకరిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. పార్టీ నాయకులు నర్సింలు గౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సింలు నాయుడు, బీఆర్ఎస్ మండల నాయకులు మహేందర్‌రెడ్డి, యాదగిరి, శేరి నారాయణరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ప్రజాసంఘాల నాయకులు చంద్రయ్య, రత్నయ్య, పలువురు జర్నలిస్టులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

జోరుగా ప్రలోభాల పర్వం..

పోటాపోటీగా ఓటుకు నోటు పంపిణీ

తాండూరు: పార్లమెంటు ఎన్నికల్లో ప్రలోభాల పర్వం జోరుగా కొనసాగింది. పోటాపోటీగా ప్రధాన పార్టీల అభ్యర్థులు డబ్బు, మద్యం తదితర తాయిలాలు పంపిణీ చేశారు. చాపకింది నీరులా భారీగా పంపకాలు జరిగాయని, అధికారులు, ప్రత్యేక బృందాలకు తెలిసినా చూసీచూడనట్లుగా వ్యవహరించారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా.. గడిచిన నెల రోజుల వ్యవధిలో ప్రజలు తమ అవసరాల కోసం నగదును వెంట తీసుకెళ్లగా.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని, వాటిని సీజ్ ఇబ్బందులకు గురిచేశారని పలువురు ఆరోపిస్తున్నారు. రాజీకయ నేతలు కోట్లాది రూపాయలు తరలించినా, పంపిణీ చేసినా వారిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇది అధికారుల పనితీరుకు నిదర్శమని వెల్లడించారు.

బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 66.5 శాతం పోలింగ్
- ఫలితం కోసం జూన్ 4 వరకు వేచి ఉండాల్సిందే

ఇబ్రహీంపట్నం: లోక్‌సభ ఎన్నికల సమరం నియోజకవర్గాల్లో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి లోక్‌సభ పరిధిలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 66.5 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డి తెలిపారు. బ్యాలెట్ బాక్సుల్లో అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమైఉంది. కాంగ్రెస్ నుంచి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బీజేపీ నుంచి బూర నర్సయ్యగౌడ్, బీఆర్ఎస్ నుంచి క్యామ మల్లేశ్, సీపీఎం నుంచి ఎండీ జహంగీర్‌లు ప్రధాన పోటీదారులుగా ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీల మధ్యే హోరాహోరిగా పోరు సాగినట్లు పరిశీలకులంటున్నారు. పోలింగ్ అనంతరం ఈవీఎం, వీవీప్యాడ్‌లను బందోబస్తు మధ్య ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాలకు తరలించారు. ఇక్కడి నుంచి భవనగిరికి తీసుకెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు వరకు భద్రపరచనున్నారు

ఆమనగల్లు: ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలలో పోలింగ్ ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా జరిగింది. ఆమనగల్లు మండలంలో 72.27 శాతం పోలింగ్ నమోదైంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో 60.22శాతం నమోదు..

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలంలోని అన్ని పోలింగ్ బూతుల్లో ప్రశాంతంగా ఎన్నికలు ముగిశాయి. సాయంత్రం 5గంటల వరకు మండల వ్యాప్తంగా 60.22శాతం పోలింగ్ నమోదు అయ్యింది.

మంచాలలో..

మంచాల: మంచాల మండలంలో 40,029 ఓట్లు ఉండగా 29,399 ఓట్లు పోలయ్యాయి. మండల వ్యాప్తంగా 73.44 శాతం ఓట్లు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: మండలంలో 75.57 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరిగింది.

కడ్తాల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికలు కడ్తాల్ మండలంలో ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 33,723 ఓట్లకు గాను 25,497 ఓట్లు పోలైనట్లు, 75.60% పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. 17,297పురుష ఓట్లకు గాను13,308 (76.9%) మంది ఓటు హక్కు వినియోగించుకోగా, 16,425 మహిళ ఓట్లకు గాను, 12,188 (74.2%) ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.


పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న సీపీ తరుణ్‌జోషి